శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కుటుంబసమేతంగా కృష్ణపట్నం శివాలయంలో ప్రత్యేక పూజలు



**ముత్తుకూరు,నవంబర్20,ప్రభాతవార్త** మండలంలోని కృష్ణపట్నం పంచాయతీలోని శివాలయంలో వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుటుంబసమేతంగా కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఆలయ పాలక మండలి సభ్యులు మంత్రికి ఘనస్వాగతం పలికారు.మంత్రి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పరమేశ్వరు ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఉండాలన్నారు.శివాలయం పనులు కూడా త్వరలో ప్రారంభించడం జరుగుతుందని ఇప్పటికే వేణుగోపాలస్వామి దేవస్థానం పనులు పూర్తి చేసి టెంపుల్‌ను ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు.అయన వెంట మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ పెద్దపాలెం సుబ్బయ్య,పసుపులేటి గోవిందయ్య,స్థానిక నాయకులు మామిడాల శ్రీనివాసులు,చింతాల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి పోటెత్తిన భక్తులు

**కోవూరు, నవంబరు 20 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో వచ్చే ప్రథమ సోమవారం సందర్భంగా ప్రాత:కాలమునే ఆలయంలో స్వామివారికి ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నర్మద నది నుంచి తెచ్చిన నర్మద బాల లింగాలకు సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చే భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, విజయలక్ష్మి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సురేష్, ధర్మకర్త మండలి సభ్యులు పి. మోహన్, ఏ. హనుమారెడ్డి, రుత్వికులు మురళీస్వామి, సుబ్బారావు స్వామి, వంశీస్వామి, శేఖర్ స్వామి, తదితరులు ఉన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి పూజలు నిర్వహించుకున్నారు.



## స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించండి

**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్20,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో అదనపు కమిషనర్ శర్మద పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.అందుకున్న ధరఖాస్తులను నిర్ధిష్ఠ గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇంజనీరింగ్ 10,సీటి ప్లానింగ్ 6,హెల్త్ విభాగం 4,సచివాలయ విభాగం 1, ఆప్కాస్ 1,హౌసింగ్ 2,మొత్తం 24 ఫిర్యాదులను స్పందన వేదికలో అదనపు కమిషనర్ అందుకున్నారు.సమస్యలు పునరావృతం కాకుండా నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు.నగర వ్యాప్తంగా నూతన రోడ్ల నిర్మాణం,డ్రైను కాలువల నిర్మాణం,మంచినీటి సరఫరా,పార్కుల నిర్వహణ,పనులను ప్రణాళికా బద్ధంగా అమలు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై అందుకున్న ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వర్షాకాలపు సమస్యలపైప్రత్యేక దృష్టి సారించి,నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో పారిశుధ్య నిర్వహణ పనులు సక్రమంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.వర్షాలకు అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలలో,రోడ్లుపై నీరు నిరల్వ ఉండకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.అన్ని పారుదల కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి నీటి ప్రవాహాలనికి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.



## రెగ్యులర్ బెయిలు రావడం శుభపరిణామం

**నెల్లూరు నవంబర్ 20, ప్రభాతవార్త-వైద్యం**మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రెగ్యులర్ బెయిలు మంజూరు కావడం శుభపరిణామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలస్యం అయినా నిజం గెలిచిందని, వైసీపీ ప్రభుత్వ మెప్పు కోసం ప్రాకులాడిన అబద్ధపు ఆరోపణల సిఐడి ఓడిందన్నారు. దీంతో న్యాయస్దానం మీద మరింత నమ్మకం పెరిగిందన్నారు. కుట్రలు, కుతంత్రాలతో న్యాయాన్ని నిర్భందించలేరని మరోసారి రుజువైందన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనం, విలువైన న్యాయస్థానాల సమయాన్ని వృధా చేయడం తప్పని, సిఐడి సాధించింది ఏదీలేదన్నారు. నవంబర్ నెల 29 నుంచి ర్యాలీల్లో, సభల్లో చంద్రబాబు పాల్గొన వచ్చని న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొందన్నారు.

## అర్జీలను నిర్ధిష్ట గడువులోపు సంతృప్తికర స్థాయిలో పరిష్కరించండి

**నెల్లూరు అర్బన్,నవంబర్20,ప్రభాతవార్త** సోమవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాధ్,డిఆర్ఓ లవన్న,జడ్పిసీ చిరంజీవితో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న కార్యక్రమంలో వచ్చే అర్జీలు పరిశీలించి మరలా ఆ అర్జీలు పునరావృత్తం కాకుండా సమస్యను సంతృప్తికర స్థాయిలో పరిష్కరించాలని సూచించారు.ఈ రోజు జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో మొత్తం 260 అర్జీలు రావడం జరిగిందని,ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి జరిగిందని,,రెవెన్యూ శాఖకు సంబంధించి 185 అర్జీలు,పురపాలక సంఘం సంబంధించి 12,పంచాయతీరాజ్‌కు సంబంధించి 12,తదితర శాఖలకు సంబంధజంచి ఎక్కువ సంఖ్యలో అర్జీలు వచ్చాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మెప్మా, హౌసింగ్, ఐసిడిఎస్,పీడీలు,రిజిస్ట్రార్ బాలంజనేయులు,డిఎస్ఓ వెంకటేశ్వరరావు,జిల్లా వ్యవసాయశాఖ అధికారి సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.



# మహిళల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ

**నెల్లూరు క్రైమ్, నవంబర్ 20, ప్రభాతవార్త** నగరంలోని స్థానిక పోలీసు పరేడ్ మైదానం నందు ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి. ఈ స్పందన కార్యక్రమంలో 128 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, దివ్యాంగుల ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధతో క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని, సహనంతో వారి సమస్యలను విని అర్ధం చేసుకొని వారికి భద్రత, భరోసా కల్పించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. స్నేహపూర్వకంగా తీసుకున్న వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తామని మహిళలను బెదిరించి నగదు, బంగారం కాజేసే వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. హత్య, అనుమానస్పద, వరకట్న, మరణాల కేసులలో ఉన్నతాధికారుల పర్యవేక్షణలో క్షుణ్ణంగా లోతైన దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు. యూపీఎల్, బార్ కోడ్, స్కానర్, ఏఈపీఎస్(ఆధార్), క్రెడిట్ కార్డు వంటి సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దొంతనం, కన్నపు నేరాలు, దోపిడి కేసులలో చోరీ సొత్తు రికవరీ కొరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆస్తి, పొలం, ఇంటి స్థలాలు వంటి సున్నిత అంశాలలో న్యాయపరమైన విచారణ జరిపి చట్ట పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం లేకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. స్పందన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేసేలా ఆదేశాలు జారీ చేశారు. స్పందనలో నమోదైన కేసులలో పురోగతి, తల్లిదండ్రులు వేదింపులు, సైబర్ నేరాలు, అనధికార చీటీలు, ప్రేమపేరుతో మోసం, కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేదింపులు, భూ ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఇతర వివాదాలు, సమస్యల ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్)హిమవతి, ఎస్సీ,ఎస్టీ సెల్ డీఎస్పీ, ట్రైనీ డీఎస్పీ హేమలత, ఎస్‌బీ సీఐ రామకృష్ణారెడ్డి, ఆర్ఐ, కంప్లైంట్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అందరం కృషి చేసి రాబోవు మన ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకోవాలి

**నెల్లూరు అర్బన్,నవంబర్20,ప్రభాతవార్త** జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ నెల్లూరు రూరల్ నియోజకవర్గం,రూరల్ మండలం,సౌత్ మోపూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కవాలంటే అనే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం అనే మాటకు నిజమైన అర్థం చెప్పి విధంగా గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,విలేజ్ హెల్త్ క్లీనిక్లు ఏర్పాటు చేసి నవరత్నాలు,నవశకం,పెదలందరికీ ఇళ్లు,భూరవి రైతు పంటల భీమా,ఇన్పుట్ సబ్సిడి,విత్తనాలు, ఎమ్‌పిపిఎస్,ఎమ్‌పియుపిఎస్,జడ్పిహెచ్ఎస్ స్కూల్‌ను మనబడి, నాడు-నేడు కార్యక్రమం ద్వారా వాటి రూపురేఖలు మార్చడం,గోరుముద్దలు కార్యక్రమం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందించడం, అదనపు గదులు, డిజిటల్ తరగతులు, జగనన్నకు చెబుదాం, లాంటి పౌష్టికాహార వల్ల అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు బూడిద విజయకుమార్,వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీమండల అధ్యక్షులు పుచ్చలపల్లి రాం ప్రసాద్‌రెడ్డి, జెసిఎస్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## తపాలా శాఖకు రూ.2.13 లక్షల జరిమాన

**నెల్లూరు క్రైమ్, నవంబర్ 20, ప్రభాతవార్త** సేవా లోపానికి గాను నష్టపోయిన బాధితురాలికి రూ.2.13 లక్షల జరిమాన చెల్లించాలని తపాలా శాఖను ఆదేశిస్తూ ఉమ్మడి నెల్లూరు జిల్లా వినియోగదారుల కోర్టు న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్ తీర్పు ఇచ్చారు.

వివరాల్లోకి వెళ్తే.. నెల్లూరు జిల్లా కావలికి చెందిన బాధితురాలు అనుమకొండ వెంకటరత్నమ్మ ఏడాదికి 7.7 శాతం వడ్డీతో కూడిన 5 ఏళ్ల ఫిక్సెడ్ డిపాజిట్ ఖాతా తెరవడానికి 2020 మార్చి 20న పోస్టల్ ఏజెంట్‌కు రూ.30లక్షలకు చెక్, డాక్యుమెంట్లను ఇచ్చింది. అదే రోజు ఖాతా తెరుస్తానని ఏజెంట్ హామీ ఇచ్చి చెక్‌ను కావలి పోస్టుమాస్టర్‌కు అందజేశాడు. ఖాతా గురించి ఏ సమాచారం తెలియకపోవడంతో 2020 ఏప్రిల్2న బాధితురాలు ఆన్‌లైన్‌లో తపాలా శాఖకు సంబంధించిన వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేసింది. తపాలా శాఖ ఆత్మకూరు సూపరింటెండెంట్ ఆదేశాలతో పోస్టుమాస్టర్ ఏప్రిల్ 28న బాధితురాలి ఫిర్యాదుకు జవాబు ఇచ్చాడు. డాక్యుమెంట్ల ధృవీకరణ తరువాత 2020 మార్చి 30న చెక్‌ను పోస్టుమాస్టర్ స్టేట్ బ్యాంక్‌కు పంపాడని, 2020 ఏప్రిల్ 2న చెక్ డబ్బు మొత్తం పోస్టు మాస్టర్ అకౌంట్‌కు జమ చేయబడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1వ తేదీ నుండి వడ్డీ శాతాన్ని 7.7 శాతం నుంచి 6.7 శాతానికి తగ్గించిందని, ఏప్రిల్ 2వ తేదీన డబ్బులు జమ చేయబడటంతో అదే రోజున వెంకటరత్నమ్మ పేరుతో అకౌంట్‌ను తగ్గించిన వడ్డీ శాతం ప్రకారం బాధితురాలి ఖాతాను చెరిచారని జవాబులో పేర్కొన్నారు. దీంతో బాధితురాలు చెక్ మార్చి 23వ తేదీన అందించానని, 7.7శాతం వడ్డీతోనే ఖాతా ఉండాలని అభ్యర్థించినా తపాలా శాఖ పట్టించుకోలేదు. దీంతో బాధితురాలు వినియోగదారుల కోర్టును ఆశ్రయించింది.

కరోనా కారణంగా రోజుకు 50 శాతం సిబ్బంది మాత్రమే విధులకు హాజరు కావడంతో చెక్‌ను ఆలస్యంగా బ్యాంక్‌కు పంపించారని, ఏప్రిల్ 2వ తేదీ డబ్బులు జమ కావడంతో అదే రోజున ఖాతా తెరిచామని, తమ తప్పు లేదని తపాలాశాఖ తరుపు న్యాయవాది వాదనలు వినిపించారు. కేసును విచారించిన న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్ తీర్పు ఇస్తూ.. ఖాతాను మార్చి 23వ తేదీన ప్రారంభించబడుతుందని తెలియజేసి తపాలా శాఖ ఏజెంట్ అవసరమైన అన్ని పత్రాలతో చెక్‌ను అదే రోజు సేకరించాడని, ఖాతాను తెరవడానికి, క్లియరెన్స్ కోసం చెక్కును పంపడానికి అవసరమైన అదనపు నిబంధనలు ఉంటే దాని గురించి మార్చి 23వ తేదీన బాధితురాలికి తెలియచేస్తుండాల్సి ఒదన్నారు. కానీ బాధితురాలు ఏప్రిల్ 20న తపాలా శాఖ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ఫిర్యాదు చేసే వరకు ఖాతా స్థితిని తెలియజేయకపోవడం తపాలా శాఖ యొక్క సేవా లోపమని పేర్కొన్నారు.

బాధితురాలి నష్టపరిహారంకు గాను రూ.1.58,247లు, మానసిక ఆవేదనకు గాను రూ.50వేలు, కోర్టు ఖర్చుల నిమిత్తం రూ.5వేలు తీర్పు వెలువడిన 45 రోజుల్లో చెల్లించాలని తపాలా శాఖను ఆదేశించారు. తీర్పు కార్యక్రమంలో మెంబరు బాలసుధ పాల్గొన్నారు.

## పెన్నా డెల్టాకు నీటి విడుదల



**అనంతసాగరం,నవంబర్20,ప్రభాతవార్త:** సోమశిల జలాశయం నుంచి పెన్నా డెల్టాకు సోమవారం 1800క్యూసెక్కులు నీటిని ప్రాజెక్టు అధికారులు విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దశరధరామిరెడ్డి, నెల్లూరు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, నెల్లూరు సెంట్రల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్‌కుమార్‌రెడ్డి, సోమశిల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రప్రసాద్,జెఇ రామ్మోహన్‌రెడ్డి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వరస్వామివార్లకు పూజలు



**సైదాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త** కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా మండల కేంద్రమైన సైదాపురం పరిధిలోని సిద్దలయ్యకోనలో వెలసి ఉన్న శ్రీ సిద్దేశ్వరస్వామి వార్లకు అభిషేకం, పూజా కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వహించారు.

## డెల్టాకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

**బుచ్చి నవంబర్ 20 ప్రభాతవార్త** కనిగిరి రిజర్వాయర్ వద్ద వవ్వేరులో ఈస్ట్రన్ చానల్ నుండి కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మొదటికారుకు నీటి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులు పరిస్థితిని అర్ధం చేసుకొని నీటిని వృదా చేయకుండా వాడుకోవాలని చెప్పారు.ఐఎబి సమావేశంలో జిల్లా కలెక్టర్ అద్యక్షతన వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన సమావేశంలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు.ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా వ్యవహారించి నీరువృదా కాకుండా చూడాలని అన్నారు.ఇరిగేషన్,వ్యవసాయాధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు నష్టం లేకుండా చూడాలని అన్నారు.ఐఎబి సమావేశం సమయంలో పచ్చచొక్కాలు వేసుకున్న వాళ్ళు రైతులపైన ప్రేమ ఉన్నట్లు డ్రామాలు వేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతు బాంధవుడు నీటిని వ్యవసాయానికి కాకుండా దేనికి ఇస్తారని అన్నారు. టిడిపినాయకులు రోడ్లపైకి వచ్చినా,రాకపోయినా రైతులకు సాగునీరు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.వైఎస్ఆర్ హయాంలో వర్షాలు పడ్డాయి, జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అయిన తరువాత కూడా వర్షాలు పడ్డాయని అన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎప్పుడు ఆకాశం వైపు చూడాల్సి వచ్చేదని అన్నారు. 6 నెలలో ఎన్నికలు ఉన్నాయని టిడిపినాయకులు డ్రామాలు,నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు.రెండు సంవత్సరాల క్రితం వరదల సమయంలో మీరు ఎక్కడకి వెళ్లారని ఆయన ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని అన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు దొడంరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతు ఇరిగేషన్ లెక్కలతో పనిలేకుండా నీటిని ఇవ్వాలని మొట్టమొదటగా కోరింది మన శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అని అన్నారు.తెలుగుదేశం నాయకులు ఇతరులు రాసిన స్క్రిప్ట్ చదువుతున్నారు తప్ప వారికి అవగాహన లేదని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రెండు కార్లు ఇచ్చారు. టిడిపి హయాంలో ఎన్ని కార్లు వేశారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. మైకు ఉందని మాట్లాడడం కాదని ఆయన ఎద్దేవ చేశారు.2014 టిడిపి హయంలో రుణమాఫీ చేస్తానని చెప్పి రిక్త హస్తాలు చూపించారని విమర్శించారు.ఈకార్యక్రమంలో వవ్వేరు బ్యాంకు చైర్మన్ యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి,డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు,జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, బుచ్చినగరపాలక చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, సచివాలయ కన్వీనర్ మోర్ల మురళీ ,వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి. కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి,టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, కౌన్సిలర్ షేక్ షకిలాబేగం, రాచూరు సత్యనారాయణ, కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అల్లాబక్ష, డాక్టర్ అల్లాబక్ష, ఇరిగేషన్ డిఇ మధు,ఇరిగేషన్ ఏఇ వినయ్,ఇరిగేషనన ఏఇ వెంకటేశ్వర్లు, బెల్లం మల్లారెడ్డి,వవ్వేరు నాయకులు శ్రావణ్,కౌన్సిలర్ శ్రీదేవి, పెంచలయ్య, సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పాల్గోన్నారు.



# హైకోర్టు తీర్పు జగన్ బ్యాచ్‌కి చెంపపెట్టు

**నెల్లూరు నవంబర్ 20, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి రెగ్యులర్ బెయిలు మంజూరు చేస్తూ, హైకోర్టు ఇచ్చిన తీర్పు జగన్ బ్యాచ్‌కి చెంపపెట్టని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అల్లీపురంలోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ నిన్న ప్రపంచ కప్ ఫైనల్‌లో ఇండియా ఓడిపోయిందని బాధలో ఉన్న వాళ్ళందరికి చంద్రబాబుకి బెయిలు రావడంతో ప్రపంచంలోని ప్రజలందరూ ఆనందపడ్డారన్నారు. రెగ్యులర్ బెయిల్‌లో కూడా కండీషన్లు కొనసాగించాలని సిఐడీ వాదించినా హైకోర్టు అంగీకరించకపోవడం శుభపరిణామని సోమిరెడ్డి అన్నారు. చంద్రబాబు స్వేచ్ఛను హరిస్తే ఎన్నికల పరిణామాలపై ఆ ప్రభావం పడే అవకాశం ఉందని, దానికోసమే ఆయనను జగన్ జైల్లో పెట్టించాడని ఆరోపించాడు. సీమెన్స్, డిజైన్ టెక్ అండ్ స్కిల్‌డెవలప్‌మెంటు కార్పొరేషన్ల మధ్య జరిగిన ట్రైపార్టీ ఒప్పందానికి సంబంధించి ఓవెండార్ సర్వీసు టాక్స్ ఎగ్గొట్టాడనే విషయాన్ని తిప్పి తిప్పి నాయుడు మీదకు తెచ్చి అక్రమ కేసు కట్టారన్నారు. సబ్ కాంట్రాక్టర్ టాక్స్ ఎగ్గొట్టిన దానికి చంద్రబాబు బాధ్యుడాని ప్రశ్నించాడు. శరత్ అసోసియేషన్ ఆడిటర్స్ ఇచ్చిన ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్టుపై ఆధారపతి చంద్రబాబుపై కేసు పెట్టారని సోమిరెడ్డి తెలిపారు. నాలుగున్నరేళ్ళ తరువాత ఇప్పుడు అక్రమ కేసులు పెట్టడంలో ఆంతర్యం ఎన్నికల్లో తాము ఓడిపోతామనే భయంతోనే ఇలా చేస్తున్నారన్నారు. లేని రింగు రోడ్డులోనూ అవినీతి అంటూ కేసు కట్టడం మీరి విచిత్రమన్నారు. ఇప్పుడు రెగ్యులర్ బెయిలు రావడంతో జగన్ బ్యాచ్ పనిపోయిందని ఆయన అన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ కేసు ట్రయల్ నడిచే సిఐడీ కోర్టుల్లోనూ మాకు న్యాయం జరుగుతుందనే గట్టి నమ్మకం ఉందన్నారు. ఈనెల 29 తరువాత చంద్రబాబు ప్రజల మధ్యలోకి రాబోతున్నారని వెల్లడించారు. జగన్ చేసే కుట్రలు, కుతంత్రాలకు పదింతలుగా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి దక్కేది సింగిల్ డిజిట్ సీట్లు మాత్రమేన్నారు.



## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**వింజమూరు,నవంబర్20,ప్రభాతవార్త** : వింజమూరులోని గ్రంథాలయంలో ఈనెల 14నుండి 20వ తేదీ వరకు లైబ్రేరియన్ జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి స్థానిక సర ్పంచ్ నల్లగొండ్ల సృజన, జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, బాలుర ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్యలు అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీ నమూనా పనిచేసే విధానాన్ని గురించి తెలియజేశారు. అనంతరం జడ్పీటిసి సభ్యులు మాట్లాడుతూ గ్రంథాలయాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అప్పుడే వారి ఉన్నతికి బాటలు వేస్తుందన్నారు. గ్రంథాలయాలు పోటీపరిక్షలకు అవసరమయ్యే విజ్ఞానాన్ని అందిస్తుందన్నారు. గ్రంథాలయాల ద్వారా అమూల్యమైన విజ్ఞానాన్ని ఎలాంటి ఖర్చు లేకుండా సముపాదించే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో లైబ్రేరియన్ జ్యోతి కిండయ్య అవగాహన కల్పిస్తూ నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం అతిథులను శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు బిస్కెట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, పాఠశాల పిఇటి ఉపాధ్యాయురాలు సుమలత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ రావడంతో శివాలయంలో టిడిపి నాయకులు పూజలు



**బిట్రగుంట, నవంబరు 20 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంతో బోగోలు మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం బోగోలు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దొడ్ల అంజయ్య, రఘురామయ్యనాయుడు, ఎల్.మాధవరావు, ఆవుల సురేష్, పుట్ట సుబ్బారావు ఎస్.కె.అహ్మద్‌బాషా, నేతి పిచ్చయ్య, పసుపులేటి వెంకటేశ్వర్లు,బచ్చు మధు, యనమాల సులమయ్య, పైడి హర్ష, పి.మనోహర్, జి.రాజేష్, యం.అమర్, నరసింహారావు, మోహన్, యన్.రంగయ్యలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు



**అల్లూరు, నవంబరు 20 ప్రభాతవార్త** : అల్లూరులోని గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎంఇవో సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ కోటేశ్వరి మాట్లాడారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ వంటి పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ఎంఇవో సునీత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.చెంచయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాటంరెడ్డి ఆదిరెడ్డి వర్ధంతి కార్యక్రమం



**అల్లూరు, నవంబరు 20 ప్రభాతవార్త** : అల్లూరులో మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి నివాసంలో సోమవారం కాటంరెడ్డి ఆదినారాయణరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన అనుచరులు నిర్వహించారు. ముందుగా కాటంరెడ్డి ఆదిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాలకృష్ణంరాజు మాట్లాడుతూ ఆదిరెడ్డి రైల్వే బోర్డు మెంబర్‌గా ఎంతో మందికి ఉద్యోగవకాశాలు కల్పించారని తెలిపారు. అంతేకాకుండా ఎంతో మందికి రక్తదానం చేసి ఆపదలో వున్న వారిని ఆదుకున్నారన్నారు. అల్లూరులో ఆయుర్వేద ప్రభుత్వ వైద్యశాల, విడవలూరు మండలంలోని వెంకటనారాయణపురంలో 40 ఎకరాల భూమిని ఇళ్ళ స్థలాలకు ఇచ్చి పేదలను ఆదుకున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎర్రటపల్లి శేఖర్‌రెడ్డి, నలగట్ల కృష్ణారెడ్డి, మాధవరావు, తలారి వెంకయ్య, ఇస్మాయిల్, రంగారెడ్డి, పెయ్యల వెంకయ్య, సురేష్, యారాసు మురళి, బాలు, విష్ణువర్ధన్‌రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే రాష్ట్రం సుభీక్షం...

**వరికుంటపాడు,నవంబర్ 20,ప్రభాతవార్త** : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే ఆంధ్రరాష్ట్రం సుభీక్షంగా,అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందనీ వైకాపా మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు,మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్ లుఅన్నారు.సోమవారం మండలంలోని విరువూరు గ్రామ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణంరాజుపల్లి లో జరిగిన సభలో మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్ మాట్లాడుతూ జగనన్న ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన ప్రతి వాగ్ధానాన్ని అమలు చేసి,ప్రజారంజక పాలన సాగిస్తున్నారన్నారు.నాలుగున్నర ఏళ్ళల్లో వైకాపా ప్రభుత్వం కోటి 40 లక్షల కుటుంబాలకు, కుల,మతాలకు,పార్టీలకు అతీతంగా నేరుగా వివిధ సంక్షేమ పథకాలను అందించా మన్నారు.ప్రజలకు ఆర్ధికంగా,ఆరోగ్యపరంగా ఓ భద్రతను,నమ్మకాన్ని జగనన్న కల్పించారన్నారు.అవ్వతాతలకు తోడుగా నిలుస్తూ ,ఎవ్వరి ప్రమేయం లేకుండానే సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఫించన్లు అందజేశారనీ,ఒకటో తేదిన మీ గడపల వద్దకే వచ్చి ఫించను నగదు అందిస్తున్న ఘనత ఒక్క జగన్‌మోహన్ రెడ్డి పాలనలోనే సాధ్యమయిందన్నారు.రైతులకు అండగా నిలుస్తూ రైతు భరోసానురైతుల ఖాతాల్లోకి నేరుగా అందించారన్నారు.విద్య కొసం అనేక పథకాలను చేపట్టి విద్యాభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు.ప్రజా ప్రభుత్వం గా జగన్ పాలన నిలించిందని కొనియాడారు. ఆరు వందల అబద్దాలతో గద్దెనెక్కి ఒక్క వాగ్దానాన్ని కూడా నేరవేర్చని చంద్రబాబుపాలన కంటే ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నేరవేర్చిన జగనన్న పాలన మంచి పాలనే ప్రజలే నిర్ణయించుకొని రాబోవు ఎన్నికల్లో ఓటు వేయాలనీ కోరారు. సచివాలయ పరిధిలో జగనన్న పథకాలకు సంబందించిన డ్యాస్ బోర్డు ప్రారంభించారు. అనంతరం పెద్ద ఎత్తున హాజరైన వైకాపా శ్రేణుల మధ్య వైస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి. నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమములో ఎంఎల్ఓ వేంపల్లి నారాయణరాజు,ఎంపిడిఓ శ్రీదేవి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జిలానీభాష, మండల జెసిఎస్ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వరరెడ్డి,పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు,ఎంపిటిసి సభ్యురాలు లక్ష్మీదేవి, సర్పం చ్‌లు దిలీప్‌కుమార్, కుమ్మిత ప్రతాప్‌రెడ్డి, పెద్దమౌలాలి,ప్రభాకర్‌రెడ్డి,నాయకులుబొల్లా మురళి, చెన్నా రాయుడు, మధుసూధన్, వెంకటరమణ,ఎల్ఐసి నారాయణ,వెంకటేశ్వర్లు,చెన్నకేశవులు,వెంకటరత్నం యేదుపాటి సరోజనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ధర్మవరం



**నెల్లూరు నవంబర్ 20, ప్రభాతవార్త-వైద్యం** : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీమంత్రి నారా చంద్రబాబునాయుడుకి హైకోర్టు బెయిలు మంజూరు చేయడంతో 47వ డివిజను మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుజాతారావు, ఆ డివిజను ఇన్‌చార్జ్ డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు నీతినిజాయితీకి మారుపేరన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి కాబట్టే నేడు ఆయనకి హైకోర్టు రెగ్యులర్ మంజూరు చేయడం జరిగిందన్నారు. స్కిల్ డెవలప్‌మెంటులో ఎలాంటి అవినీతి జరగకపోయినా కావాలనే చంద్రబాబుపై కేసు నమోదు చేయించి జగన్ జైల్లో పెట్టించాడని ధర్మవరం ఆరోపించాడు, చంద్రబాబు బయట ఉంటే రానున్న ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందనే భయంతో ఇంతరాద్ధాంతానికి జగన్ ఒడిగట్టాడన్నారు. వైసీపీ చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలు, దోపిడీలు, హత్యలు, మానభంగాలన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌ని ఇంటికి పంపించడం ఖాయమని సుబ్బారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోటపాటి రాజ, పద్మాబాయి, పద్మజ, భాస్కర్, సుధా, జయంత్, సాయికృష్ణ, నక్షత్ర, రాహుల్, సీమకుర్తి వెంకటేశ్వర్లు, రెహమాన్, అద్దంకి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

**వింజమూరు,నవంబర్20,ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేను పారదర్శకంగా చేయాలని ఎంపిడిఒ ఎం.రాజేష్‌బాబు తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిక చేసిన సచివాలయ సిబ్బంది వాలంటీర్లతో, మహిళా పోలీసులు, విఆర్‌ఒలతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కులగణన సర్వే కార్యక్రమ ఇన్‌చార్జ్ ఎన్.రామిరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే విషయంలో నిర్లక్ష్యంగా కానీ, అలసత్వం కానీ లేకుండా చేయాలన్నారు. గ్రమీణులు పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళితే వారి నమోదును చాలా జాగ్రత్తగా చేయాలన్నారు. ఈకార్యక్రమం సూక్ష్మంగా చేయాలన్నారు. ఇంటింటికి వెళ్ళి సర్వేను సమగ్రంగా నమోదు చేయాలన్నారు. ఈసర్వే చేసేటప్పుడు కళ్ళు, చేతివేళ్ళు సేకరించి ఓటిపి వచ్చేలా జాగ్రత్త పడాలన్నారు. ఓటిపిని వారు తెలియజేసే విధంగా నిదానంగా నచ్చచెప్పి సర్వే పూర్తి చేయాలన్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండా జాగ్రత్తగా చేయాలన్నారు. ఏదైనా సమస్యలుంటే తహసిల్దార్ , ఎంపిడిఒతో కలసి వచ్చి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈసర్వే కోసం ఏర్పాటు చేసిన యాప్‌ను యాక్టివేట్ చేసుకొని దారి ద్వారానే ఈసర్వే చేయాల్సి ఉందన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో సంబరాలు జరుపుకున్న టిడిపి శ్రేణులు



**ఉదయగిరి,నవంబర్20,ప్రభాతవార్త** : ఉదయగిరి మండలంలోని బస్టాండ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి హైకోర్టు నుండి పూర్ధిస్థాయిలో బెయిల్ మంజూరు కావడం వలన ఉదయగిరి టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.ఉదయగిరి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబునాయుడిని వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి 52రోజులపాటు ఆయనను జైల్లో ఉంచి మానసికంగా క్షోభపెట్టిందని తెలిపారు.అనారోగ్య కారణాలతో మధ్యంతర బెయిల్ ఏసిబి కోర్టు నేడు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం పూర్తిస్థాయిలో బెయిల్ ఇవ్వడం సంతోషకరంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నల్లిపోగు రాజా,సందానీ,ఓబుల్‌రెడ్డి టిడిపి శ్రేణులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి స్పందన కరువు



**ఉదయగిరి,నవంబర్20,ప్రభాతవార్త**ఉదయగిరి మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన సంద్పన కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు హాజరైయ్యారు.డిప్యూటీ తహశీల్దార్ షేక్.ఫజియా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులందరూ పాల్గొనగా అర్జీలు కొన్ని మాత్రమే వచ్చాయని వారు తెలిపారు.ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఎంతో ఆర్భాటంగా ప్రారంభించినా ప్రజల నుండి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడం ఆలోచించాల్సి న పరిస్థితి ఉందని పలువురు వాపోయారు.ప్రజలలో సరైన అవగాహన లేకనా లేక అధికారులు పనులు చేయడంలేదనా కారణం ఏదైనప్పటికి మండలస్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నీరుగారిపోతుందని అర్జీదారులు ఆందోళన వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో డి.ఈశ్వరమ్మ,ఐసిడిసిఎస్ అధికారిణి లావణ్య,సూపర్వైజర్‌నూర్‌జహాన్,సాంఘీక సంక్షేమ అధికారిణి ఆదిలక్ష్మీ,ఎన్ఆర్‌జిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి మండల కార్యాలయంలో కులగణన శిక్షణ తరగతులు



**ఉదయగిరి,నవంబర్20,ప్రభాతవార్త** : ఉదయగిరి మండలంలోని మండల కార్యాలయంలో గల శ్రీ స్త్రీశక్తి భవన్‌లో 12సచివాలయాలకు సంబంధించిన సచివాలయ సిబ్బంది,వాలంటీర్లును ఎంపిడివో ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో కులగణన కార్యక్రమంపై శిక్షణా శిభిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిబ్బందికి పలు అంశాలమీద శిక్షణ ఇచ్చిన అధికారులు ప్రతి రెండుసచివాలయాలకు కలిపి ఒక నోడల్ అధికారి ఆధ్వర్యంలో ఈ సర్వే నిర్వహించవలసి వస్తుందని ప్రతి ఒక్కరూ తమకు నిర్ధేశించిన కార్యక్రమాలను ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని తెలిపారు.నవంబర్ 27 నుండి జరిగే ఈ కార్యక్రమం డిశంబర్ 3వరకు ఉంటుందని ప్రజల సమన్వయంతో అధికారులతో కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ అధికారి ఆదిలక్ష్మీ,ఈవొపిఆర్డి మల్లికార్జున,ఎంఈవో తోట శ్రీనివాసులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## హర్షం వ్యక్తం చేసిన అబ్దుల్‌అజీజ్

**నెల్లూరు నవంబర్ 20, ప్రభాతవార్త-వైద్యం** : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి బెయిలు మంజూరు కావడంతో నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు వల్ల జగన్‌కి ఏమి ఒరిగిందో అర్ధం కావడంలేదన్నారు. తాను జైల్లో ఉన్నానని, చంద్రబాబుని కూడా జైల్లో పెట్టాలనే దురుద్దేశ్యంతోనే ఇన్ని రోజులు వ్యవస్థలను మేనేజ్ చేసి కారాగారంలో నిర్బంధించారన్నారు. ఈ పరిణామాలు జగన్ కక్ష సాధింపు రాజకీయాలకు నిదర్శమని, చంద్రబాబు రాష్ట్రానికి చేసిన మేలును వైసీపీ ప్రభుత్వం మరవడం శోచనీయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలంతా చంద్రబాబుకు మద్ధతుగా సంఘీభావం తెలపడం ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు. ప్రజల ఆశీస్సులతో బాబుకి మధ్యంతర బెయిలు మంజూరు అయిందని, రాష్ట్రంలోఏ విష సంస్కృతిని పెంచి పోషిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడడానిక ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించాడు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్‌వో



**ఉదయగిరి,నవంబర్20,ప్రభాతవార్త** : మండలకేంద్రమైన ఉదయగిరిలోని తహశీల్దార్ కార్యాలయాన్ని తెలుగుగంగ ప్రాజెక్టు అడిషనల్ కలెక్టర్ రమేష్‌రాజా ప్రేమ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఎలక్షన్ డ్యూటీ అధికారులు,డిఎల్‌ఒలతో కలిసి మండలంలోని ఓటర్ల చేర్పులు,మార్పులు ఏ విధంగా రాజకీయ నాయకులతో కలిసి పనులు పూర్తి చేస్తున్నారో సమీక్షించామన్నారు.ప్రజలకు ఎవరికైనా తమ ఓటుమార్పు,చేర్పులపై అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలియజేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా




**నెల్లూరు అర్బన్,నవంబర్20,ప్రభాతవార్త** : సోమవారం జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో అసైన్మెంట్ చట్టాన్ని తూటిపొటిచి దళజత గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని దళిత సంఘర్షణకు అన్యాయం చేస్తున్నారని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లీ,కార్యకర్తలు జిల్లా కలెక్టర్‌కు అర్జీ ఇవ్వడం జరిగింది.మన జిల్లాలో 40వేల ఎకరాల భూములకు పట్టాదారు పాసుపుస్తకాలతోపాటు భూహక్కు కల్పిస్తుంది అది చెప్పడం శుభపరిణామం అయినప్పటికీ అందులో బడుగు,బలహీన వర్గాలపై దళిత గిరిజన వర్గాలకు భూములు హక్కులు కల్పించలేకపోతున్నారని ఇటీవల ప్రభుత్వం వారు అసైన్మెంట్ చట్టంమైన ఒకటి 77 చట్టాన్ని తూట్లు పొడిచి అసైన్మెమంట్ భూమి ఎవరి వద్ద ఉంటుందో వారికి పట్టాదారు పాస్‌బుక్కు హక్కులు కల్పిస్తామని చట్టాన్ని సవరణ చేసి వివరించారు.దీని మూలంగా ఎస్సీ,ఎస్టీ,దళిత,గిరిజన,ధనవంతులు భూస్వామి వర్గం అక్రమించుకున్న విషయం తెలిసిందే, మరళా ఇప్పుడు భూములన్నీ కూడా 20సంవత్సరాలు అనుభవం ఉందని వారికి దారదత్తం చేసి మా పరిస్థితి ఏమిటి అని ఈ సందర్భంగా తెలియజేశారు.కాబట్టి ప్రభుత్వం అసైన్మెంట్ చట్టం ప్రకారం 70శాతం భూమిని నిరుపేదలకు ఇవ్వాలని ఎట్టి పరిస్థితుల్లో అక్రమించుకునే వారికి 20ఎకరాలు ఇస్తే ఒప్పుకోమని ఈ సందర్భంగా వారు తెలియజేసి కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు.

## శంఖవరంలో మానమ్మకం నువ్వే జగనన్న

**వింజమూరు,నవంబర్20,ప్రభాతవార్త** : మండలంలోని శంఖవరంలో సోమవారం మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మండల వైసిపి కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులు రెడ్డి , సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి , సర్పంచ్ బి.మల్లీశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా సచివాలయ కార్యాలయంలో జగనన్న సంక్షేమ కార్యక్రమాలను డిస్‌ప్లే బోర్డును జడ్పీటిసి సభ్యులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగనన్న ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈకార్యక్రమానికి ప్రజల్లో ఎంతో అనూహ్య స్పందన ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున సంక్షేమ పథకాలు ప్రతి పేదవాని ముంగిటకు చేరాలని అలా చేరేందుకు సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు కృషి చేస్తున్నా రన్నారు. జగనన్న మా నమ్మకం నువ్వేకార్యక్రమం ద్వారా ప్రజల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై ఉన్న నమ్మకాన్ని మరింతగా పెరిగేందుకు ఈకార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలని అనే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.రాజేష్‌బాబు, ఎసిఎస్ కన్వీనర్ పల్లాల ప్రసాద్‌రెడ్డి, భోగిరెడ్డి వెంకటరమణారెడ్డి, సానం గంగిరెడ్డి, చిలకల కృష్ణారెడ్డి, మహిళా పోలీసులు , కార్యాలయ , పంచాయతీ కార్యదరి ్శ సురేష్, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్లూరులో కులగణన సర్వేపై శిక్షణ

**అల్లూరు, నవంబరు 20 ప్రభాతవార్త** : అల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం కులగణన సర్వేపై శిక్షణా కార్యక్రమాన్ని ఎంపిడివో శ్రీదేవి, తహశీల్దార్ చంద్రశేఖర్, స్పెషలాఫీసర్ పెంచలయ్యల ఆధ్వర్యంలో మండలంలోని సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వంద సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో కులగణన సర్వే చేయడానికి కమిటీలు వేసి అన్ని రకాల అంశాలను దృష్టిలో వుంచుకొని సర్వే చేపట్టడానికి నిర్ణయించిందని తెలిపారు. కులాల వారి జనాభా, ప్రస్తుత సామాజిక విద్య, ఆర్థిక పురోగతి, జీవన ప్రమాణాలు తెలుసుకొని సర్వేలో నమోదు చేస్తారన్నారు.ఈ నెల 27 నుండి డిసెంబరు 3వ తేది లోగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు కులగణన సర్వే చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పుట్టా ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదానం



**బుచ్చి నవంబర్ 20 ప్రభాతవార్త** : శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు తన స్వగ్రామం అయిన కొట్టాలు గ్రామంలో తన తల్లి పుట్టా సుబ్బమ్మ పేరుతో పెద్దఎత్తున అన్నదానం చేశారు.సుబ్బమ్మ ద్వితియవర్ధంతి సందర్భంగా ఈఅన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, కుటుంబసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కులగణనను సత్వరమే పూర్తి చేయండి



**బిట్రగుంట, నవంబరు 20 ప్రభాతవార్త** బోగోలు మండలంలో ఈ నెల 27 నుంచి డిసెంబరు 3వ తేది వంకు జరగనున్న కులగణనను సత్వరమే పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి సుధాకర్ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కులగణన మీద పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు జరిగిన శిక్షణా తరగతులలో ఆయన పాల్గొని మాట్లాడారు. కులగణనలో తప్పులు తడకలు లేకుండా వేగవంతంగా పూర్తి చేసేందుకు వాలంటీర్లకు సహకరించాలని సూచించారు. సచివాలయ సిబ్బంది కూడా అందుబాటులో వుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ,సచివాలయ కార్యదర్శులు, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

## సాగునీటి వాడకంలో మెళుకువులు పాటించాలి

**బిట్రగుంట, నవంబరు 20 ప్రభాతవార్త** కావలి సబ్‌డివిజన్ పరిధిలోని డెల్టా ప్రాంతమైన బోగోలు మండలంలోని కొన్ని గ్రామాలకు విడుదలైన సాగునీటిని వాడకంలో రైతులు మెళుకువులు పాటించాలని మండల వ్యవసాయాధికారిణి విజయలక్ష్మి సూచించారు. సోమశిల జలాశయం నుండి సోమవారం విడుదలైన సాగునీటి వాడకంలో ఇరిగేషన్ శాఖ సూచనలు పాటించాలని అదే విధంగా వరినార్లు పోసేందుకు తగిన సమయం లేనందున వరి విత్తనాలు వెదజల్లి దాని ద్వారా పంట పండించాలని తెలిపారు. ఎకరాకు 15 కేజిల నుండి 20 కేజిల వరకు తక్కువ కాలంలో పండే వరి విత్తనాలను వినియోగించాలని తెలిపారు. ఆయకట్టు చివరి రైతులు ఎట్టి పరిస్థితులలో వరి వేయకుండా ఆరుతడి పంటలు వేసి సహకరించాలని కోరారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**కావలి రూరల్, నవంబరు 20 ప్రభాతవార్త** కావలి వెంగళరావునగర్‌లోని ప్రభుత్వ శాఖ గ్రంథాలయంలో సోమవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల ముగింపు కార్యక్రమం జరిగింది. గ్రంథాలయాధికారిణి ఎస్.సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విద్యాశాఖ 2వ అధికారి వెంకట సుబ్బయ్య పాల్గొని మాట్లాడారు. విద్యార్థిని, విద్యార్థులు తరచుగా గ్రంథాలయాలను సందర్శించి పుస్తక జ్ఞానంతో మేధావులుగా ఎదగాలని తెలిపారు. లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, యువత గ్రంథాలయాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామూహిక స్వీయ పఠనం, డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు,ఉపాధ్యాయులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నెల్లూరు జిల్లా మహిళా కబడ్డీ జట్టు ఎంపికలు

**కావలి రూరల్, నవంబరు 20 ప్రభాతవార్త** ఉమ్మడి నెల్లూరు జిల్లా మహిళా కబడ్డీ జట్టు ఎంపికలు ఈ నెల 23వ తేది సాయంత్రం 3 గంటలకు కావలి ఉదయగిరి రోడ్డులోని మినీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు ఉమ్మడి నెల్లూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాసకిరణ్, అధ్యక్షులు గద్దె వెంకటేశ్వర్లు, కార్యదర్శి వి.శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి ఆర్.క్రిష్ణమూర్తిలు తెలిపారు. మహిళా కబడ్డీ క్రీడాకారిణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని తెలిపారు. ఎంపికైన వారు ఈ నెల 29 నుంచి కర్నూలు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పాల్గొంటారని తెలిపారు. వివరాలకు సెల్ నెంబర్లు 9440503548, 929895060లలో సంప్రదించాలని కోరారు.

## గ్రంథాలయ చైర్‌పర్సన్‌చే షీల్డ్ అందుకున్న డాక్టర్ రఘు



**నెల్లూరు టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త** గ్రంథాలయ 56వ జాతీయ వారోత్స వాలలో భాగంగా సోమవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో డాక్టర్ రాజుపాలెం రఘు, గ్రంథాలయ చైర్‌పర్సన్ దొంతు శారదచే షీల్డ్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ డాక్టర్ రఘు గ్రంథాలయాలకు ఎన్నో పురాతన, నూతన, విలువైన పుస్తకాలను పాఠకుల కోసం గ్రంథాలయాలకు బహుకరించి సేవలు అందించారని ప్రశంసించారు. అందుకోవడం తనకు మధుర జ్ఞాపకరమని డాక్టర్ రఘు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కే.కుమార్ రాజా, జిల్లా డిప్యూటీ లైబ్రేరియన్ సీహెచ్ ప్రసాద్, నెల్లూరు పట్టణ, ప్రజా సైన్స్ అధ్యక్షులు ఎం.సతీష్‌కుమార్, స్థానిక నెల్లూరు మున్సిపల్ కార్పొరేటర్ కామాక్షి దేవి, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కే.మురళీ మోహన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ 56వ గ్రంథాలయ వారోత్సవాలు



**నెల్లూరు టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త** నెల్లూరు నగరం బారకాసు, మూలపేటలోని జస్టిస్ ఎంఆర్‌ఏ అన్సారీ స్మారక గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు క్రమం తప్పకుండా ఒక్కొక్క రోజు ఒక అంశంపై ఈ వారోత్స వాలు నిర్వహించినట్లు లైబ్రేరియన్ చంద్రగిరి ఈశ్వరమ్మ తెలిపారు. 14వ తేదీ మంగళవారం బాలల దినోత్స వం, 15వ తేదీ బుధవారం పుస్తక ప్రదర్శన, 16వ తేదీ గురువారం గ్రంథలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ఆర్ రంగన్నాథన్, అయ్యంకి వెంకట రమణయ్య స్మరించుకోవడం జరిగిందని అన్నారు. 17వ తేదీ శుక్రవారం కవి సమ్మేళనం, సెమినార్‌లు, రచయితల సందేశాలు నిర్వహించారు. ఈ వారోత్స వాలను డిప్యూటీ డైరక్టర్ బీఆర్ అహ్మద్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా ఆకస్మికంగా సందర్శించారు. 18వ తేదీ శనివారం ఏనుగుల సుందరరామిరెడ్డి మున్సిపల్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు, క్విజ్ చిత్రలేఖనం మొదలైనవి నిర్వహించడం జరిగిందని, 19వ తేదీ ఆదివారం మహిళా దినోత్స వం సందర్భంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని, 20వ తేదీ సోమవారం ముగింపు వేడుకలు సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థినీ, ఇద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థినీ, విద్యార్థులకు లైబ్రేరియన్ ఈశ్వరమ్మ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రత్నం స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రంథాలయ పాలకులు పెద్ద సంఖ్యలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అయప్పస్వాములకు అన్నదాన కార్యక్రమం



**కలిగిరి,నవంబర్20, ప్రభాతవార్త;** కలిగిరి తిప్పవద్దగల ఆంజనేయ, వీర బ్రహ్మేంద్ర స్వామి సన్నిదిలో అయ్యప్పస్వాములకు నిర్వాహకులు సోమవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కలిగిరి మండలంలోని అన్నిగ్రామాలనుండి అయ్యప్పస్వాములు విచ్చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వాకులు కొండారెడ్డి మాట్లాడుతూ ప్రతిసంవత్స రం కార్తీక మాసంలో స్వాములకు అంజనేయ, వీర బ్రహ్మేంద్రస్వాములవారి సన్నిదిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేక్రమంలో ఈసంవత్స రం కూడా అన్నదాన కార్యక్రమం స్వాములకుఏర్పాటు చేయడం ఆనందాయకమన్నారు. అదేవిదంగా మంగళవారం కూడా స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## వైకుంఠపురం గిరిజన కాలనీని సందర్శించిన యానాది సంక్షేమ సంఘం



**నెల్లూరు టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏడో రోజు రిలే పాదయాత్ర సందర్భంగా నాల్గో డివిజన్ పరిధిలోని వైకుంఠపురం గిరిజన కాలనీని సందర్శించి వారి స్థితిగతులను అధ్యయనం చేయడం జరిగిందని యానాది సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శేఖర్ తెలిపారు. సుమారు 300 కుటుంబాల వరకు గిరిజనులు నివసిస్తున్నారని తెలిపారు. కొంతమందికి ఆధార్ కార్డులు, రేషన్ ఇప్పటికే లేవని ప్రత్యేక చర్యల ద్వారా ఈ సమస్యను అధికారులు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కువ మంది మున్సిపల్ కార్మికులు వారి పిల్లలు మత్తు పదార్థానికి బానిసై చిన్న వయసులోనే మరణాలు ఎక్కువ అవుతున్నాయని, వీటిపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. సందర్భంగా ఇక్కడ నూతన కమిటీ ఏర్పాటు చేసి ఇండ్ల చెంచయ్య, మల్లిక జాన్సన్, ఎనిగేటి యాకోబులను కమిటీ బాధితులుగా నియమించామని తెలిపారు. 53వ డివిజన్‌లోని గాంధీ గిరిజన కాలనీ సందర్శించి సాలు చింతల నుండి గాంధీ గిరిజన కాలనీలోకి వచ్చే రహదారి రెండు సంవత్సరాల క్రితం అతి భారీ వర్షాల వల్ల దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని అక్కడి గిరిజనులు కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. దాదాపు 50 కుటుంబాల వారు గాంధీ గిరిజన కాలనీలోకి వెళ్లి బియ్యం, పెన్షన్లు తీసుకొనుట చాలా ఇబ్బందిగా ఉందని తెలిపారు. రెండు కాలనీలో తమ దృష్టికి వచ్చిన గిరిజన సమస్యలను పరిష్కరించేందుకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరువీధుల విశ్వనాథం, పొట్లూరు కొషోర్, బండి పెంచలయ్య, మల్లిక జాన్సన్, ఇనుగేటి యాకోబు, చలంచర్ల చెంచయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమం ఒకసారి చూడండి



**కలిగిరి, నవంబర్20, ప్రభాతవార్త;** నాలుగన్నర సంవత్స రాల కాలంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి సంఓఏ పథకాలు, అభివృద్ధిని ఒకసారి చూడాలని కలిగిరి జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి తెలి పారు. సోమవారం కలిగిరి మండలంలోని చిన్నఅన్నలూరు సచివాలయ పరిదిలో ఆంద్రప్రదేశ్‌కు జగన్మోహ న్‌రెడి ఎందుకు కావాలంటే కార్యమ్రానికి ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలూరి మాట్లాడుతూ ఎంతోకాలంగా అబివృద్ధికి నోచుకోని అంధ్ర ప్రదేశ్‌ను అబివృద్దిపథలో నడిపిసస్తున్న ఏకైక ముఖ్యమంత్రి ఒక్క జగన్మోహన్‌రెడ్డి అని మరువరాదన్నారు. ప్రతి ఇంటికి లబ్దిచేకూరుతుందంటే అదిఒక్క జగన్ పాలనలో నేనన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారి వాలెంటీరు వ్యవస్తను తీసుకువచ్చి ప్రతి 50 ఇళ్లకు వాలెంటీరును ఏర్పాటు చేసి ప్రభుత్వ పలాలు నేరుగా లబ్దిదారుని ఇంటికే చేరుస్తున్నారన్నారు. అందుకే జగన్ ఆంధ్రకు అవసరమన్నారు. ఈవిషయం లబ్దిపొందుతున్న ఏఇంటి నడిగినా చెబుతారన్నారు. ఇంటికే పించన్, అమ్మవడి,విద్యాదీవెన, నాడునేడు ఇలా అనేక పథకాలు దేశంలోనే మొట్టమొదటిసారి ఏర్పాటు చేసి ప్రజలచేత మెప్పు పొందినవ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని మరువరాదన్నారు. సర్పంచి,కలిగిరి మండల పార్టీ కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి,మొలకా శ్రీనివాసులరెడ్డి , యంపిడిఓ, అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## సదరంకు వచ్చే వారు సంబంధిత పత్రాలతో రావాలి



**కోవూరు, నవంబరు 20 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సోమవారం సదరం పరీక్షల కోసం వచ్చే రోగులు తప్పనిసరిగా వాటికి సంబంధించిన పత్రాలతో రావాలని ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ రవిబాబు తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నిర్వహించిన సదరం క్యాంపులో ఆయన మాట్లాడుతూ ఈ పరీక్ష కోసం వచ్చే రోగులు మీ సేవలో నమోదు చేసుకున్న తరువాత వారికి వచ్చే మెసేజ్‌ను తప్పనిసరిగా ఒక కాపీ జెరాక్స్ తీసుకురావాలన్నారు. దీంతో పాటు వారి ఆధార్, రోగానికి సంబంధించిన డాక్టర్ సర్టి ఫికేట్, ఎక్స్‌రేలు కూడా తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. సోమవారం నిర్వహించిన సదరం క్యాంపులో 15 మంది నమోదు చేసుకోగా.. కేవలం 8 మంది మాత్రమే హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ కిషోర్, తదితరులు ఉన్నారు.

## కులగణన సర్వే పారదర్శకంగా చేపట్టాలి



**కోవూరు, నవంబరు 20 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఈ నెల 27వ తేది నిర్వహించనున్న కులగణన సర్వేను పారదర్శకంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం కోవూరు మండలంలోని సచివాలయ ఉద్యోగులు, సంబంధిత వాలంటీర్లతో ఈ సర్వేకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లిన సందర్భంలో వారి కులం, ఏయే పనులు చేస్తున్నారు అనే విషయాలను తప్పనిసరిగా సంబంధిత యాప్‌లో నమోదు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సర్వే కార్యక్రమాన్ని వలంటీర్లు, సంబంధిత సచివాలయ ఉద్యోగులు సంయుక్తంగా నిర్వహించాలని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం శిక్షణకు సంబంధించి వీడియో ద్వారా అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత్, ఎంఈవో రహీమ్, ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

## విలువలతో కూడిన విద్య గ్రంథ పఠన ద్వారానే లభిస్తుంది




**కోవూరు, నవంబరు 20 ప్రభాతవార్త :** విద్యార్థి దశలో విలువలతో కూడిన విద్య గ్రంథాలయ పఠనం ద్వారా లభిస్తుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీపీ లక్ష్మీప్రసూన తెలిపారు. కోవూరు మండలం నేతాజీనగర్‌లోని వైకేఆర్‌అండ్‌కే డిగ్రీ కళాశాలలో సోమవారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు ముగింపు సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక పరిజ్ఞానాన్ని పెంచడమే కాకుండా పరీక్షల్లో పోటీతత్వాన్ని పెంపొందిచేందుకు ఈ గ్రంథాలయ పఠనం ఎంతగానో తోడ్పడుతుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థికి పుస్తక పఠనంకు మించిన ప్రత్యామ్నాయం లేదన్నారు. అంతే కాకుండా నిరంతర అధ్యయనం, అభ్యాసం విద్యార్థి యొక్క జీవితంలో కోరుకున్న లక్ష్యాల వైపు నడిపిస్తాయన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వకృత్వం, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథాలయ విభాగాధిపతి డాక్టర్ ఎన్. ప్రభాకర్, అధ్యాపకులు ఎం. మధుసూదన్‌రావు, డాక్టర్ అచ్యుత్ రావు, డాక్టర్ లావణ్య, డాక్టర్ శోభారాణి, డాక్టర్ బాలకోటేశ్వరరావు, డాక్టర్ విజయ, ఏ. హరిప్రసాద్, జాన్‌పాల్, తదితరులు ఉన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలి



**కోవూరు, నవంబరు 20 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో డిసెంబర్ నెలలో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించేలా ఫిజికల్ డైరెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండలంలోని అన్ని పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయం వారీగా ఈ పోటీలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. ఒక్కో సచివాలయానికి ఒక పీఈటీ పర్యవేక్షణలో ఈ పోటీలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీల్లో నిర్వహించే కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్, క్రికెట్ పోటీలకు సంబంధించి మైదానాలను సిద్ధం చేయాలని సూచించారు. ఎంఈవో రహీమ్, ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, ఫిజికల్ డైరెక్టర్లు దేవిక, డెలీలా, పీఈటీ వెంకటసుబ్బమ్మ, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## గ్రామాల్లోని ప్రతి మహిళ సంఘంలో సభ్యురాలిగా ఉండాలి



**కోవూరు, నవంబరు 20 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న మహిళలు తప్పనిసరిగా పొదుపు గ్రూ పుల్లో సభ్యులుగా చేర్పించేలా సంబంధిత గ్రామాల్లోని వీవోఏలు తగు చొరవ తీసుకోవాలని వెలుగు ఏపీఎం వెంకటస్వామి పేర్కొ న్నారు. స్థానిక సంఘమిత్ర కార్యాలయంలో సోమవారం మండ లంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ తప్పనిసరిగా అక్షరాస్యులు కావాలని, ఇంకా ఎవరైనా పొదుపు గ్రూపుల్లో నిరక్షరాస్యులు ఉంటే వారిని గుర్తించి అక్షరాస్యులుగా తయారు చేయాలన్నారు. రికార్డుల నిర్వహణ క్రమం తప్పకుండా నిర్వహించడమే కాకుండా పొదుపు సమా వేశాలను సంబంధిత తేదీల్లో నిర్వహించుకునేలా సంఘ బంధం అధ్యక్షుల్లో అవగాహన పెంచాలన్నారు. ఈ సమీక్షలో కోవూరు సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, కోశాధికారి ధనమ్మ, సీసీ వసంత, ఉన్నారు.

## స్వల్పకాలిక రుణాలపై రైతులు దృష్టి పెట్టాలి



**కోవూరు, నవంబరు 20 ప్రభాతవార్త :** కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ప్రస్తుతం వ్యవసాయం సాగు చేస్తున్న రైతులు నీటి లభ్యత వల్ల స్వల్ప కాలిక రకాలపై దృష్టి పెట్టాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ స్వల్పకాలిక రకాలైన ఎన్ఎల్ఆర్ 34449, ఎన్ఎల్ఆర్ 3354, ఆర్ఎన్ఆర్ 15048 రకాలను వేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. అదేవిధంగా నాట్లు వేసుకునే రైతులు డిసెంబర్ 15వ తేదిలోగా వేసేలా తగు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. నీటి లభ్యతకు సంబంధించి ఐదు మండలాల్లో వ్యవసాయ శాఖ , ఇరిగేషన్ శాఖ అధికారులు సంయుక్తంగా గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలను ఈ నెల 21వ తేది నుంచి నిర్వహించడం జరుగుతుందని, ఈ అవగాహన కార్యక్రమాలకు ఆయా గ్రామాల రైతులు హాజరై అధికారులు ఇచ్చే సలహాలు, సూచనలు తప్పక పాటించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## సంక్షేమ అభివృద్ధి వైసీపీ ప్రభుత్వంలోనే




**కోవూరు, నవంబరు 20 ప్రభాతవార్త :** ఒక వైపు రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ సచివాలయం-2లో సోమవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు, జగనన్నే మా నమ్మకం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్ట సుఖాలను తెలుసుకుని అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చడమే కాకుండా ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఐదు సంవత్స రాలు పరిపాలించిన ఓ మహనీయుడు ఈ రాష్ట్రాన్ని అప్పులమయం చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వెళ్లాడన్నారు. అందుకే ఆ వ్యక్తిని ప్రజలు ఛీకొట్టి 151 స్థానాలను వైసీపీకి ఇచ్చారన్నారు. అటువంటి వ్యక్తి మరలా ముఖ్యమంత్రి కావాలనే తపనతో వస్తున్నాడని అటువంటి మాయలోడిని ప్రజలు గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టి ఇంటి ముంగిటికే ప్రభుత్వ పథకాలు అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డినే అన్నారు. అటువంటి వ్యక్తికే మరలా పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కోవూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న ప్రసన్నకుమార్‌రెడ్డిని మరలా ఎన్నికల్లో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, మండల కన్వీనర్ ఎన్. సుబ్బారెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వసంతకుమార్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, నేతలు నందగోపాల్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. అంతకుముందు సచివాలయంలో అభివృద్ధి పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్, మల్లికార్జున, నాగార్జున, తదితరులు ఉన్నారు.

## విద్య, వసతి దీవెనలలో నిబంధనలు మార్చడం దారుణం



**నెల్లూరు నవంబర్ 20, ప్రభాతవార్త-వైద్యం** విద్యా, వసతి దీవెనల్లో కొత్తగా నిబంధనలను పెట్టి సంవత్స రాతంలో విద్యార్థుల జీవితాలతో జగన్ చెలగాటమాడుతున్నాడని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి మండిపడ్డారు. సోమవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేజర్ల మాట్లాడుతూ టీడీపీ హయాంలో అమలు చేస్తున్న ఫీజు రీఎంబర్స్ మెంటు పథకానికి జనగన్న విద్యా దీవెన అని, ప్రీ పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ పథకానికి జగనన్న వసతి దీవెన అని పేర్లు మార్చి వీటిని కొత్తగా ప్రవేశపెట్టినట్లు జగన్ ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో ఫీజు రీఎంబర్స్ మెంటును ప్రభుత్వం నేరుగా కళాశాలలకు చెల్లించేదన్నారు. వైసీపీ ఆ విధానాన్ని మార్చి విద్యార్థుల తల్లులు ఖాతాలో నేరుగా జమ చేస్తుంది. ప్రభుత్వం సకాలంలో వారి ఖాతాల్లో నగదు జమ చేయకపోవడంతో, ఫీజులు కట్టమని కళాశాలలు, విద్యార్థులపై ఒత్తిడి చేస్తుండటంతో వారి తల్లిదండ్రులు అప్పులు చేసి ఫీజులు కడుతున్నారని ఆయన ఆరోపించాడు. గతంలో ప్రభుత్వ ఆదేశాలతో తల్లి పేరుతో బ్యాంక్ ఖాతా తెరువగా నేడు విద్యార్థి, తల్లి పేరుతో బ్యాంకులో జాయింట్ అకౌంట్ తెరవాలని, అది కూడా ఈనెల 23వ తారీఖులోపు తెరవాలని నిబంధన పెట్టిందని లేనిపక్షంలో వారి అకౌంట్లో డబ్బులు వేయమని చెప్పిందన్నారు. ఖాతా తీసుకున్న వారికి డెబిట్ కార్డు, ఏటీఎం కార్డు ఉండకూడదని నిబంధన పెట్టిందన్నారు. ఈ నిబంధనతో ఎక్కడో చదువుకుంటున్న విద్యార్థులు వారి స్వగ్రామాలకు వచ్చి, వారి తల్లితో కలిసి జాయింట్ ఖాతా తెరవాలని, దానికోసం వారి కళాశాలకి సెలవు పెట్టాల్సి ఉంటుందన్నారు. ఇవన్నీ చూస్తుంటే తక్కువ సమయం ఇచ్చి ఈ పథకాలు విద్యార్థులకు వారి సంఖ్య తగ్గించేందుకు ఇలాంటి నిబంధనలు పెడుతోందని చేజర్ల తెలిపారు. విద్య, వసతి దీవెనల్లో కొత్తగా పెట్టిన నిబంధనలు ఎత్తివేసి పాత విధానాన్నే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

